


నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 20-8-2025 పేజీలు : 10


# అభివృద్ధికి అమడ దూరంలో

# హుజూరాబాద్



- ఆరోపణలు ప్రత్యారోపణలతో కాలం వెళ్లదీస్తున్న నాయకులు
- రాజకీయాలు చేస్తూ... పనులు మరిచారు - పెద్దిరెడ్డి, ఈటల మినహా నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం
- ప్రచారం కోసమే చెక్కుల పంపిణీ - రాజకీయాలు మాని అభివృద్ధి చేయాలని కోరుతున్న ప్రజలు

హుజూరాబాద్, ఆగస్ట్ 19, ప్రజా జ్యోతి :

హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గతంలో ఉరుకుల పరుగుల మీద సాగిన అభివృద్ధి నేడు నత్త నడకన కూడా సాగడం లేదు. ఇరు పార్టీల నాయకులు హామీలు మరిచారో... లేక అభివృద్ధి చేస్తే మాకు ఒరిగేది ఏముంటుంది అనుకున్నారో ఏమో తెలియదు గానీ ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారు. కొత్తగా హుజూరాబాద్ అభివృద్ధి కోసం నిధులు తీసుకు రాలేకపోయినా గతంలో మొదలుపెట్టిన పనులు నిధుల కొరతతో నిలిచిపోయిన పనులను సైతం ముందు సాగించే నాధుడు కరువయ్యాడు.

6 లో..



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

ప్రభుత్వం సరఫరా చేసే మందుల పై అవగాహన కల్పించాలి

ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మిగతా 8లో...

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

- యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే




రాజన్న సిరిసిల్ల ఆగస్టు - 19 (ప్రజాజ్యోతి):

యూరియా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ గీతే అన్నారు.

మిగతా 9లో...

# మెకాలే విద్యా విధానం భిక్షాటన సమస్య స్వాతంత్ర్యం 79 ఏళ్లు పూర్తయ్యాక భారత అభివృద్ధి దిశ




**గొల్లపల్లి, ఆగస్టు 19, 2025 (ప్రజా జ్యోతి):** భారతదేశం ఆధ్యాత్మికత, సంస్కృతి, సాంప్రదాయ విద్యా వ్యవస్థలను ధ్వంసం చేసి, విదేశీ విద్యా విధానాన్ని రుద్దడం ద్వారా బ్రిటిష్ పాలకులు తమ ఆధిపత్యాన్ని బలపరచారు. లార్డ్ మెకాలే పేరుతో ప్రసారం అవుతున్న 1835 ఫిబ్రవరి 2వ తేదీ ప్రసంగంలో ఆయన భారతీయుల ఉన్నతమైన విలువలను గుర్తించి, ఈ దేశాన్ని జయించాలంటే ఆ విలువలను, విద్యా వ్యవస్థను ధ్వంసం చేయాలనుకున్నట్లు చూపబడుతోంది. ఈ ప్రసంగం అసలైన చారిత్రక పత్రాల ఆధారంగా సత్యమా కాదా అన్నది ఇంకా వివాదాస్పదమే అయినా, బ్రిటిష్ పాలకులు భారతీయ విద్యా పద్ధతిని కూలగొట్టి, స్థానంలో ఇంగ్లీషు విద్యను రుద్దారన్నది మాత్రం అనివార్యమైన నిజం.ప్రాచీన భారతదేశం విద్యా సంపదలో మహోన్నతం. గురుకులాల నుండి తక్షశిల, నళంద వరకు ప్రపంచంలోనే ఉన్నత విద్యా కేంద్రాలు ఇక్కడే వెలసాయి. వేదశాస్త్రాలు, గణితం, ఖగోళశాస్త్రం, ఆయుర్వేదం వంటి విభాగాల్లో అపూర్వమైన విజ్ఞానం ఉండేది. ప్రజలు స్వాభిమానం కలిగి, ఆర్థికంగా బలంగా, విలువలతో కూడిన జీవితం గడిపేవారు. అటువంటి సమాజంలో భిక్షాటన అనే పదం దాదాపు లేనట్టే ఉండేది.కానీ నేటి భారతదేశంలో పరిస్థితి భిన్నంగా ఉంది. వీధుల నుండి రైల్వే స్టేషన్ల వరకు భిక్షాటన ఒక పెద్ద సమస్యగా పెరిగింది. వృద్ధులు, అనాథలు, వికలాంగులు, చిన్నారులు %-% ఆహారం కోసం, బట్ట కోసం, ఔషధం కోసం భిక్షాటనకు దిగుతున్నారు. ఇది మన సమాజంలోని ఆర్థిక అసమానతలకు స్పష్టమైన ప్రతిబింబం. ఒకప్పుడు "భారతదేశంలో భిక్షగాడు కనబడలేదని" అన్న వ్యాఖ్యలు వినబడితే, నేడు మనం ఆ వాస్తవానికి విరుద్ధ దిశలో ప్రయాణిస్తున్నాం.ఇక్కడ ఒక ముఖ్యమైన ఆలోచన అవసరం. మన దేశం స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాలు గడిచాయి. ఈ దాదాపు ఎనిమిది దశాబ్దాల కాలంలో మనం అణు శక్తి నుండి అంతరిక్ష విజ్ఞానం వరకు విశేషమైన అభివృద్ధి సాధించాము. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నిలిచాము. హైదరాబాదు ఔషధ పరిశ్రమల హబ్‌గా, బెంగళూరు సాఫ్ట్‌వేర్ రంగంలో గ్లోబల్ సెంటర్‌గా, పంజాబ్ పంటల నిల్వగా, కేరళ ఆరోగ్య మోడల్‌గా %-% అనేక రంగాల్లో మనం ముందడుగు వేసాము. కానీ అంతేకాకుండా మన సమాజంలో భిక్షాటన, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అసమానతలు ఇంకా నేటికీ మిగిలి ఉన్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఇటీవల చేసిన ప్రసంగంలో "భారతదేశం ప్రపంచ ఔషధ తయారీలో అగ్రగణ్య స్థానం సంపాదించింది" అని గర్వంగా ప్రకటించారు. అయినప్పటికీ ప్రజలలో చాలా మంది నకిలీ మందుల సమస్యతో బాధపడుతున్నారు. ఇదే విధంగా అంతరిక్షంలో చందమామపై పరిశోధనలు చేస్తున్న మన దేశంలో, ఒకవైపు లక్షలాది మంది ఆకలితో రోడ్డుపై భిక్ష అడుగుతున్నారు. ఇది మన అభివృద్ధి అసమానతలను చూపిస్తుంది.కాబట్టి ఈ 79 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటున్న మనం, మెకాలే విధానాల వలన కోల్పోయిన విలువలను గుర్తు చేసుకోవాలి. మన విద్యా విధానం స్వదేశీ భావంతో, శాస్త్రీయ దృష్టితో, ఆధునిక విజ్ఞానంతో ముందుకు సాగాలి. అలాగే సమాజంలో బలహీన వర్గాలకు చేయూతనిస్తూ, భిక్షాటన సమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలసి కృషి చేయాలి.భారతదేశం నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందేది ప్రతి పౌరుడు గౌరవప్రదమైన జీవితం గడిపినప్పుడే. అభివృద్ధి అనే పదం కేవలం రాకెట్లలో, భవనాలలో, ఐటి కంపెనీలలో మాత్రమే కాక, పేదవాడి కడుపు నిండినప్పుడు, భిక్షగాడి చేయి ముడుచుకున్నప్పుడు, ఆకలితో రోడ్డు మీద వాలిపోయే చిన్నారి మళ్లీ పాఠశాలలో కూర్చున్నప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధిగా పరిగణించాలి.మన మూలాలను మరువకుండా, మన సంస్కృతిని కాపాడుతూ, ఆధునికతను సొంతం చేసుకుంటూ %-% ప్రతి భారతీయుడు మేల్కొని ముందడుగు వేయాలి. అదే మెకాలే కట్టించిన బానిసత్వానికి అసలైన సమాధానం. అదే 79 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని సార్థకం చేసేది.

**ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్**

## "ఆరోగ్యం కాపాడే ఔషధాలు కొనుగోలు ముందు జాగ్రత్తలు తప్పనిసరి!"



**గొల్లపల్లి, ఆగస్టు 19, 2025 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే శక్తి ఔషధాల్లోనే ఉన్నప్పటికీ, వాటిని ఎక్కడి నుంచి, ఎలా కొనుగోలు చేస్తున్నామన్నది ఎంతో ముఖ్యమైన అంశం. సరైన మెడికల్ షాపుల నుండి మాత్రమే మందులు కొనుగోలు చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. లైసెన్సు ఉన్న మెడికల్ షాపులలోనే మందులు తీసుకోవాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రిస్క్రిప్షన్ మందులు కొనరాదు. ఔషధం ప్యాకేజింగ్‌ను జాగ్రత్తగా పరిశీలించి గడువు తేది, తయారీ సంస్థ పేరు, బ్యాచ్ నంబరు ఉన్నాయా చూడాలి. తెరిచి ఉన్న లేదా సగం వాడిన మందులను ఎప్పుడూ తీసుకోరాదు. ఎల్లప్పుడూ సీల్ చేసిన ప్యాకేజీలలో ఉన్న ఔషధాలను మాత్రమే కొనుగోలు చేయాలి. మందులు కొనుగోలు చేసిన తర్వాత బిల్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే సందర్భంలో కూడా ప్రభుత్వ అనుమతి పొందిన ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారానే కొనాలి. అనుమానాస్పద మందులు లేదా నాణ్యతలేని ఔషధాలు గమనించిన వెంటనే సమీప డ్రగ్ కంట్రోల్ అధికారులకు తెలియజేయాలి. ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యం కలిగినది కాబట్టి, మందులు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి ఈ జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలి.జి.కొటేశ్వర్ రావుజాతీయ అధ్యక్షులు, డ్రగ్ కంట్రోల్ అధికారుల సంఘం

## ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా





**కొడిమ్యాల,ఆగస్ట్ 9,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళ ఆకట్టుకున్నాయి.మండల విద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీఓ స్వరూప హజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా బోధించటానికి వివిధ రకాల బోధన అభ్యాసన సామగ్రి తయారుచేసి ప్రదర్శించడంజరిగింది. కార్యక్రమానికిప్రధానోపాధ్యాయులువిజయేంద్ర, శ్రీనివాసరాజు,జ్యోత్స్నదేవిన్యాయనిర్ణేతలుగావ్యవహరించారు.బోధనోపకరణాల ప్రదర్శనలో ప్రతిభచూపిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం వారు జిల్లా స్థాయిలో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

## కాసాని జ్ఞానేశ్వర్ చేసిన సేవలు మరువలేనివి



**కొడిమ్యాల,ఆగస్ట్ 19,(ప్రజాజ్యోతి):** కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో ఘనంగా నిర్వహించారు.అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పులి నర్సన్న అతిథిగా హాజరై మాట్లాడుతూ కాసాని ముదిరాజ్ జాతికి చేసిన సేవలు మరువలేనివన్నారు.గత 40 సంవత్సరాలుగా జాతి కోసం పోరాటం చేసిన ఏకైక వ్యక్తి కాసాని జ్ఞానేశ్వరని,తన జాతి కోసం జెండా రూపకల్పన చేసిన మహా వ్యక్తని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బల్ల అంకుష్,గుడిపల్లి చిన్నమల్లయ్య,అంజయ్య,మల్లేశం,ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే

### పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



**కోరుట్ల ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల, మెట్పల్లి మున్సిపల్ కార్యాలయాలలో అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ పట్టణలలో రోడ్లు, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని అధికారులను కోరారు. కోరుట్లలో అయిలపూర్ రోడ్డు పూర్తిగా పాడయిందని, రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని కొన్ని చోట్ల నీరు సరిగ్గా రావట్లేదని తెలిపారు. అమృత్ సర్ పనులు ఎక్కడి వరకు వచ్చాయని త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. రానున్న వినయకచవితి సందర్భంగా పట్టణాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎలక్ట్రిసిటీ డీఈ మధుసూదన్, ఏ.డిలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు 'పింగిళి '... కార్మిక, కర్షకులే పింగిలి బలగం

## -ప్రజల మద్దతులో పాతికేండ్ల రాజకీయ ప్రస్థానం-అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి లో రమేష్

## -ప్రజాక్షేత్రంలో చక్కటి పేరు సంపాదించిన నేత






**జమ్మికుంట, ఆగస్టు19 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ వ్యవస్థలో ఓ సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం పాతికేండ్ల మైలురాయికి చేరుకుని ముందుకు సాగుతోంది. ఈరాజకీయ ప్రస్థానంలో ఆయన నీతి, నిజాయితీ, ప్రజాసేవనే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. అవినీతి ఎంగిలి అంటకుండా ప్రజాక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆ లీడర్ జమ్మికుంట మండలం విలసాగర్ కి చెందిన పింగిళి రమేశ్. రాజకీయాలకు అతీతంగాఅందరి ఆదరణ పొందుతూ.. శ్రమ జీవి 'నేస్తం'గా ప్రజాజీవితంలో ఆయన చక్కటి ఆదరణ పొందారు. జమ్మికుంట మండలం విలాసాగర్ నుండి తెలుగుదేశం పార్టీ నుండి సామాన్య కార్యకర్త గా ప్రారంభమై అప్పటి మాజీ మంత్రి కమలపూర్ ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్‌గా పింగిలి రమేశ్ ప్రస్థానం మొదలైంది.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోసం 2010 ఉప ఎన్నికల సమయంలో తెలుగుదేశం కి రాజీనామా చేసి కమలపూర్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నేతృత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. **గ్రామస్థాయి నేత నుంచి జిల్లా స్థాయి బిసి నాయకుడిగా పింగిళి రమేశ్ :**పింగిలి రమేష్ ఏ పదవి చేపట్టిన ప్రతి పదవిలో మార్క్ చూపించి అందరివాడిగా నిలిచారు. నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజల్లో చక్కటి గుర్తింపు పొందిన ఆయన.. దివంగత నేత, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2001, ఆగస్టు20న విలాసాగర్ గ్రామ సర్పంచ్‌గా ప్రజల మద్దతుతో ఎన్నికయ్యారు. అనంతరం రకరకాల పదవులు చేపడుతూ.. ముందుకు సాగిన రమేశ్.. ప్రజల ఆత్మ'బంధువు'గానే కాక అజాతశత్రువుగా పేరు గాంచారు. 2010 ఉప ఎన్నికల సమయంలో కేసీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించాక జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి ఆ పదవికే వన్నె తెచ్చి పది జిల్లాల రైతాంగానికి ఎన్నో సేవలు అందించి రైతుల మన్ననలు కూడా పొందిన నాయకుడిగా ఎదిగారు. ప్రస్తుతం కరీంనగర్ డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. **విలాసాగర్ ప్రజలకు రుణపడి ఉంటా :** ఇన్నేళ్ల తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన విలాసాగర్ గ్రామ ప్రజలు, కార్మికులు, కర్షికులకు రుణపడి ఉంటానని పింగిళి రమేశ్ పేర్కొన్నారు. తాను భవిష్యత్తులో ఏ పదవిలో ఉన్నా విలాసాగర్ వాసులకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా.. నిరంతరం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కార్మికులు, కర్షకులే కాకుండా వ్యాపారస్తులు సైతం తనకు మద్దతు తెలుపుతూ సహకరించారని అన్నారు.. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవిందర్ రావు తో తను కేడీసీసీ వైస్ చైర్మన్ గా పనిచేసిన ఐదు సంవత్సరాలలో తన నుండి నేర్చుకున్న విషయాలు అనుభవం మరువలేనిదని అన్నారు.తను ఈ స్థాయికి రావడంలో సహకరించి, తనను నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పింగిళి స్పష్టం చేశారు. **రమేశ్‌కు అన్ని వర్గాల ఆదరణ :** కార్మిక, కర్షకులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లో ప్రేమ అభిమానాలు ఆదరణ పింగిళి రమేశ్ పొందారు. అందరినీ కలుపుకుని పోయే మనస్తత్వం కలిగిన ఆయన ప్రజాసేవలో .. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేశారు. హమాలి కార్మిక సంఘంనాయకుడిగా, జమ్మికుంట ఏఎంసీ చైర్మన్‌గా, ప్రస్తుతం సహకర రంగంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్‌గా నిత్యం ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తుండటం పింగిళి రమేశ్ నైజం అని చెప్పొచ్చు. ఆయన ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, ఆయన్ను పదవులు వరించి వస్తాయని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**గొల్లపల్లి, ఆగస్టు 19, 2025 (ప్రజా జ్యోతి):** ఫోటోగ్రఫీని ఒక కళగా, వృత్తిగా, జ్ఞాపక సాధనంగా కీర్తించుకునే మహత్తర సందర్భం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం. ఈ దినోత్సవం 186వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండల కేంద్రంలో ఛాయాచిత్ర, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. అసోసియేషన్ అధ్యక్షులు పొనగంటి రాజరత్నం ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్తగా ప్రపంచవ్యాప్తంగా కీర్తిపొందిన లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సభ్యులందరితో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా రాజరత్నం మాట్లాడుతూ, "ఫోటోగ్రఫీ అనేది మాయాజాలం. ఒక్క క్షణాన్ని శాశ్వతంగా నిలబెట్టగల అద్భుత శక్తి ఈ కళలోనే ఉంది. కన్నులముందు కనుమరుగైపోయే సంఘటనలను శాశ్వత జ్ఞాపకంగా నిలుపుకోవడం ఫోటోగ్రఫీ గొప్పతనం. ఒక చిత్రంలో అనేక భావోద్వేగాలను వ్యక్తపరచగల మాధ్యమం ఫోటోగ్రఫీ మాత్రమే. చరిత్రను రాసేది పత్రికలు అయితే, చరిత్రను నిలుపుకునేది ఫోటోగ్రఫీ" అని ఆయన అన్నారు. అంతేకాకుండా యువతరం ఈ వృత్తిని మరింత ఆసక్తితో స్వీకరించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని ప్రతిభను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి సజ్జనపు జనార్ధన్, క్యాషియర్ బొడిగ గంగాధర్, ఉపాధ్యక్షుడు గుండ తిరుపతి, సహాయ కార్యదర్శి అల్లే ప్రవీణ్, ముఖ్య సలహాదారు ఎండి ఖజామీయా పాల్గొన్నారు. సభ్యులంతా ఉత్సాహంగా హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఫోటోగ్రఫీ కళను కీర్తిస్తూ, వృత్తిని గౌరవిస్తూ, భవిష్యత్ తరాలకు ప్రేరణనిస్తూ గొల్లపల్లిలో నిర్వహించిన ఈ వేడుకలు విజయవంతమయ్యాయి. కెమెరా వెనుక కష్టపడే ఫోటోగ్రాఫర్లకు గౌరవాన్ని చాటుతూ, కళా వైభవాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి.

# ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ

## .... జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు -19:** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20 కష్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పిక్కింగ్ %ద% ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# అమాయకపు ఆదివాసీలపై హత్యాకాండ ఆపివేయాలి

## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

## ఆగస్టు 24న హన్మకొండ అంబేద్కర్ భవన్లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలి

## తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ లు

**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 19 :** ఈ దేశ అటవీ సంపదను కాపాడుతున్న అమాయకపు ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపవద్దని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో ఆదివాసి హక్కులు- కార్పోరేటీకరణ కగార్ హత్యకాండ కాల్పుల విరమణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో 2024 నుంచి మావోయిస్టులను అణిచివేత పేరిట కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను హత్య చేసిందని ఆరోపించారు. 17నెలల కాలంలో దాదాపుగా 540మందిని ఎన్‌కౌంటర్ల పేరిట హత్య చేశారని, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఖనిజ వనరులను అదాని, అంబానీలకు దోచిపెట్టేందుకు ఈ హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అడవి సంపదను కొల్లగొట్టేందుకు ఆదివాసీలను అడవుల్లో నుంచి తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. మోదీ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండను నిలిపివేయాలని, మావో యిస్టులతో శాంతిచర్చలను జరుపాలని ఆదివాసీలకు అండగా ఉండాలని ఆగస్టు 24న హనుమకొండ లోని అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్న బహిరంగ సభకు మేధావులు బుద్ధి జీవులు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు రామటెంకి మల్లేష్, జనగామ రాజన్న, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, కంక లింగయ్య ,కళాకారుడు జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంను కలిసిన కోనరావుపేట గౌడ సంఘం నాయకులు

### ఈ నెల 26 న సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు ఆహ్వానం

కోనరావుపేటబీ ఆగస్టు.19(ప్రజా జ్యోతి):కోనరావుపేట గౌడ సంఘం నాయకులు మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండలంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ నెల 26న పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్ లను ఆహ్వానించినట్లు గౌడ సంఘం మండల అధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, గౌడ సంఘం నాయకులు వెంగలి వెంకటేష్ గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,అంజయ్య గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను పరిశీలించిన కలెక్టర్**

**ప్రస్తుత నీటి నిల్వ, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర అంశాల పై ఆరా**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు -19:** ఎల్లంపల్లి రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత? వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రస్తుతం 35 గేట్ల ద్వారా ఎల్లంపల్లి నుంచి దిగువకు వరద విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు నుంచి భారీ ఎత్తున వరద వస్తున్నందున ఎల్లంపల్లి దిగువకు నీరు విడుదల చేస్తున్నామని, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్రెల కాపర్లు, చేపలు పట్టేవారు రైతులు సామాన్య ప్రజలు నది దాటే ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. డ్యాం గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షించారు. నీటి విడుదల అంశాలు రెగ్యులర్ గా ప్రెస్ కు విడుదల చేయాలని కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రామగుండం మండలం లోని ముంపు ప్రాంతం మల్యాపూర్ గ్రామంలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో నీరు ఒకే చోట నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీఈ సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. సత్యనారాయణ, డీఈ బుచ్చి బాబు, శరత్ బాబు,తహసిల్దార్ ఈశ్వర్, ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపా కేంద్ర ప్రభుత్వం వల్లే యూరియా కొరత : మండల కాంగ్రెస్ నేతలు




**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** రైతులకు ఏర్పడిన యూరియా కొరతకు బీజేపా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్యలు పేర్కొన్నారు.మంగళవారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రైతుల గోస కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కు, అలాగే బీజేపా నాయకులకు పట్టడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులందరికీ సరిపడా యూరియా సరఫరా చేయాలని బీజేపా ఎంపీలు, కేంద్ర మంత్రులను డిమాండ్ చేశారు. బీజేపా నాయకులను చూస్తే "దున్నపోతుపై వర్షం పడినట్లుంది" అని ఎద్దేవా చేశారు.దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగానికి అవసరమైన యూరియా సరఫరా చేయాలని ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించారని, అయితే దాన్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనం చేయడానికి బీజేపా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసిందని ఆరోపించారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే రైతుల సమస్యలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయకుండా బీజేపా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్‌తో కలిసి ఆందోళనలు చేపట్టాలని ఆయన సూచించారు.సమావేశంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడిగేల రవీందర్ గుప్తా, బండారి బాల్‌రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, శెట్టిపల్లి బాలయ్య, మద్ది నారాయణ రెడ్డి, గంట బుచ్చ గౌడ్, పందిళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎల్లారెడ్డిపేట సీఐ బి. శ్రీనివాస్ గౌడ్




**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే యజమానులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహించడం, యాంప్లిఫైయర్‌తో బాక్సులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు సహించబోవడం లేదని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంలో మండపాల వద్ద గాని, శోభాయాత్రలలో గాని డీజేలు, యాంప్లిఫైయర్ బాక్సులు వాడితే డీజే యజమానులతో పాటు నిర్వాహకులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండపాల వద్ద చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, అవి కూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతించబడతాయని తెలిపారు. అధిక శబ్దాలు చేసే డీజేల వలన చిన్న పిల్లలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఎల్లారెడ్డిపేట మండల పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని సీఐ బి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

## చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ

-సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్




**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 19:** చరిత్రను సజీవంగా నిలిపేది,నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో గ్రఫి అని సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1837 లో డాగ్యురోటైప్ ప్రక్రియను కనుగొన్న జ్ఞాపకార్థంగా నేడు ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ప్రపంచంలోనే ఫోటోగ్రఫీ వైవిధ్యమైన కళగా నిలుస్తోందని అన్నారు. అనంతరం ఎన్టిపిసి కి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, జర్నలిస్టు కంది నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కంది నాగరాజు గత 20 సంవత్సరాల నుండి ఫోటోగ్రాఫర్ గా, జర్నలిస్టుగా సేవలందిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారంలో నాగరాజు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, జనగామ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో రోడ్డుపై గల మురికి నీటిని తొలగింపు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 19:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు సిసి రోడ్డుపై మురికి నీరు నిల్వ అయింది దీనితో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు ఈ విషయం ఎం పి ఓ మహమ్మద్ హరిపు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎంపీ ఓ హరి సెక్రెటరీ రమాదేవిలు మంగళవారం రోజున సిబ్బందితో శుభ్రం చేశారు గ్రామస్తులు వారిని అభినందించారు వీరి వెంట కారోబార్ అంబాల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 19:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ ఈరోజు మృతి చెందాడు పందిలా లక్ష్మీపురం పెద్దంపేట గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మాజీ ఎంపీటీసీ రావి సదానందం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులర్పించిన జువ్వడి కృష్ణారావు




**కోరుట్ల ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మామిడాల శంకరయ్య మృతిచెందగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈరోజు గ్రామంలో శంకరయ్య మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సొల్ల భీమయ్య, దినేష్, హరీష్, మాజీ ఉపసర్పంచ్ బొడ్ల శ్రీనివాస్, ప్రకాష్, నాగయ్య సింగిల్ విండో చైర్మన్, సత్యనారాయణ, రాజు, తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ సతీమణి శోభమ్మకు రాజన్న చిత్రపటం అందజేసిన చల్మెడ



**కోనరావుపేట:ఆగస్టు.19(ప్రజా జ్యోతి):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి శోభమ్మ వారి మనువడు హిమాన్షులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి రాజన్న చిత్రపటాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అందజేశారు.వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణ,మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన కొనరావుపేట సింగిల్ విండో పాలకవర్గం



**కోనరావుపేట:ఆగస్టు.19(ప్రజా జ్యోతి):**
కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య తో పాటు పాలకవర్గం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి షాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సింగిల్ విండో పాలకవర్గాన్ని ఆరు నెలల పాటు కొనసాగించాలని ప్రభుత్వం జీవో జారీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ను సన్మానించమని తెలిపారు అలాగే సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరరూ ఇందులో సింగిల్విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి డైరెక్టర్లు రమేష్ రెడ్డి కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీలన

**- జువ్వడి కృష్ణారావు**





**కోరుట్ల ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలోని హాజీపూర 2వ వార్డులో ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాల ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు కోరుట్ల కాంగ్రెస్పార్టీనియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడినర్సింగారావు,కోరుట్ల మున్సిపల్ కమిషనర్,లను దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాల మరమ్మత్తుల కొరకు మాట్లాడి ఈ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు వసి ఉర్ రెహమాన్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎం ఏ నయీమ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహిపాల్,ఏఎంసి డైరెక్టర్లు అబ్దుల్ వాసీద్, ఎండీ అయూబ్,రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముజ్జు,రియాజ్, మహిపాల్,హరీష్,షారు తదితరులు పాల్గున్నారు.

## పోచమ్మ తల్లి వార్షికోత్సవ ప్రచార రథాన్ని ప్రారంభించిన డీఎస్పీ దుర్శెట్టి రఘు చందర్



**జగిత్యాల టౌన్,ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలోని పురాణిపేట శ్రీ లోకమాత (గాజుల) పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ ప్రచార రథాన్ని ప్రారంభించిన జగిత్యాల డీఎస్పీ దుర్శెట్టి రఘు చందర్ . ఈ సందర్భంగా డీఎస్పీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం 63వ వార్షికోత్సవం తేదీ 2025 ఆగస్టు 20 బుధవారం నుండి 2025 ఆగస్టు 23 శనివారం వరకు జరుగు ఉత్సవ ప్రచార రథం ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల్ చారి , రాఘవ చారి, జనగామ గంగాధర్,అయిలా చంద్ర ప్రకాశ్, మునిధర్ ,వడ్లురి హరికృష్ణ, సత్యజిత్ , ప్రవీణ్, ఆలయ పూజారి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైకిళ్ల పంపిణీ


**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**
భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా "మోడీ కానుక" పేరుతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు అల్మాస్పూర్ దుమ్మల ఉన్నత పాఠశాల, దుమాల గ్రామ పాఠశాలల్లో విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ"సైకిళ్లను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కృషి చేసి, పదో తరగతిలో ఉత్తీర్ణులై భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలి" అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్మాస్పూర్ హెడ్‌మాస్టర్ కుమారస్వామి, దుమాల హెచ్ఎమ్ కన్నం గంగయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, నంది నరేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి



పూర్ణిమ, జిల్లా కార్యదర్శి మూడవత్ రజిత లత, లీగల్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్, సీనియర్ నాయకులు బందరపు లక్ష్మారెడ్డి, ఉడుగుల యాదగిరి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మనకు కుమార్, కదిరి రవి, చెట్టుకూరి సత్తయ్య, రవీందర్ నాయక్, వర్కుటి రాజు, ప్రదీప్ రెడ్డి, గుర్రం సాయికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్, మారవేణి రంజిత్ కుమార్, సింగర వేణి, కృష్ణా హరి, ఉత్తం సాయికుమార్, మోగులోతు చంద్రయ్య, చందు శ్రీనివాస్, గంట చరణ్ గౌడ్, నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో "హుజురాబాద్"

- ఆరోపణలు ప్రత్యారోపణలతో కాలం వెళ్లదీస్తున్న నాయకులు
- రాజకీయాలు చేస్తూ... పనులు మరిచారు - పెద్దిరెడ్డి, ఈటల మినహా నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం
- ప్రచారం కోసమే చెక్కుల పంపిణీ - రాజకీయాలు మాని అభివృద్ధి చేయాలని కోరుతున్న ప్రజలు




**హుజురాబాద్, ఆగస్ట్ 19, ప్రజా జ్యోతి :**
హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గతంలో ఉరుకుల పరుగుల మీద సాగిన అభివృద్ధి నేడు నత్త నడకన కూడా సాగడం లేదు. ఇరు పార్టీల నాయకులు హామీలు మరిచారో... లేక అభివృద్ధి చేస్తే మాకు ఒరిగేది ఏముంటుంది అనుకున్నారో ఏమో తెలియదు గానీ ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారు. కొత్తగా హుజురాబాద్ అభివృద్ధి కోసం నిధులు తీసుకు రాలేకపోయినా గతంలో మొదలుపెట్టిన పనులు నిధుల కొరతతో నిలిచిపోయిన పనులను సైతం ముందు సాగించే నాధుడు కరువయ్యాడు. కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న ఈటెల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉండడంతో నిధుల వరద పారింది. అప్పటివరకు అభివృద్ధికి నోచుకోని హుజురాబాద్ ఒక్కసారిగా అభివృద్ధి ఉరుకుల పరుగుల మీద సాగింది. కోట్లాది రూపాయల నిధులు నియోజకవర్గానికి కేటాయించడంతో పెండింగ్ లో పనులతో పాటు హుజురాబాద్ అభివృద్ధికి కావలసిన పనులను సైతం మెరుపు వేగంతో పరిగెత్తించిన ఘనత ఈటల రాజేందర్ దే. అంతకుముందు 1999లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన ఇనుగాల పెద్దిరెడ్డి తరువాత హుజురాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది ఈటల మాత్రమే.

**ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలం వెలదీస్తున్న నాయకులు**
హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడమే తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు మినహా ఈ ప్రాంత అభివృద్ధి కోసం అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిందేమీ లేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై నిధుల కొరత వల్లనో, కాంట్రాక్టర్ల వల్లనో... చాలావరకు పనులు నిలిచిపోయాయి. కనీసం ఆ పనులపైన కూడా దృష్టి సారించడం లేదు. హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రమైన హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మోడల్ చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్, మినీ స్టేడియం ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో చాలా పనులు పెండింగ్ లో ఉన్నప్పటికీ అటు అధికార పార్టీ నాయకులు గానీ, ఇటు ప్రతిపక్ష పార్టీల నాయకులు గాని పట్టించుకోకపోవడం వారి పనితీరుకు అద్దం పడుతున్నాయి.



నిర్మాణ దశలో నిలిచిపోయిన అంబేద్కర్, పూలే భవనం

**- ప్రచారానికి... చెక్కుల పంపిణీ...**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే చెక్కుల పంపిణీ హుజరాబాద్ నియోజకవర్గం లోని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ రాజకీయ లబ్ది కోసం, ప్రచారాల కోసం వాడుకుంటున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధి పై మాత్రం దృష్టి సారించడం లేదు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటింటికి తిరుగుతూ ఒకరు పంచితే, అదే రీతిలో మరొకరు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇరు పార్టీల నాయకులు తమదైన శైలిలో నియోజకవర్గ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు తెస్తానని ఒకరు, విద్య కు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి మండల కేంద్రంలో స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మరొకరు ఇలా ఇంకా ఎన్నో హామీలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అటు అధికార పార్టీ నాయకులు గాని, ఇటు హుజురాబాద్ శాసనసభ్యులు గాని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఒకరిపై ఒకరు ఆరోపణలు మానుకొని హుజురాబాద్ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలి**
**వేల్పుల ప్రభాకర్, ప్రజాసంఘాల నాయకులు**



కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయాలు మాని హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. నిర్మాణ దశలో నిలిచిపోయిన అంబేద్కర్, పూలే భవన నిర్మాణం కోసం ఇరు పార్టీల నాయకులకు వినతి పత్రాలు సమర్పించాం. నిధులు మంజూరై ఉన్న భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు సైతం హుజురాబాద్ నాయకులు స్పందించడం లేదు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించే దిశగా ఈ నాయకులు పనిచేయడం లేదు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు 19 ప్రజాజ్యోతి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 19-08-2025, మంగళవారం రోజున స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముత్యాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "కరిగిపోయే కాలంలో చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబాలు ఫోటోలు. ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బంధించి జీవితకాలం వాటిని పదిలంగా దాచుకోవచ్చు. ఒక ఫోటో అనేది జ్ఞాపకాలే కాక, ఓ కథ, ఓ చరిత్ర. వెయ్యి పదాలతో చెప్పదగ్గ భావాన్ని ఒక ఫోటో స్పష్టంగా చూపిస్తుంది. నాగరికత జీవన విధానాన్ని ఫోటోలు ప్రతిబింబిస్తాయి" అని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు మహమ్మద్ అజీముద్దీన్, ప్రధాన కార్యదర్శి పెంజర్ల తిరుపతి యాదవ్, మహమ్మద్ ఫక్రుద్దీన్, మహమ్మద్ షాదుల్, మారోజు కుబేర స్వామి, మారోజు నరసింహా చారి, దయాకర్, ఆరే రాజు, బసవపురం కృష్ణ, పాలోజు శంకర్, వేముల శ్రీధర్, గణగోని బంటి, కొండ శివ తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**
అవయవ దానం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచిన పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్, ఛాయాచిత్ర రంగంలో విశిష్ట సేవలందించిన ముత్యాల ప్రభాకర్ రెడ్డిలకు ఘన సన్మానం లభించింది.



బతికుండగానే అవయవదానం (దేహదానం) చేయడానికి అంగీకారం తెలుపుతూ ఒప్పంద పత్రాన్ని మెడికల్ కాలేజ్‌కు రాసిచ్చిన రమేష్ నిస్వార్థతను అందరూ అభినందించారు. మరోవైపు, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో అవార్డు గ్రహీత ప్రభాకర్ రెడ్డి సేవలను కొనియాడుతూ, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరికీ శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల నరసింహులు, ప్రముఖ వ్యాపారి బొమ్మకంటి అశోక్ గుప్తా, మిత్ర యూత్ అధ్యక్షులు స్వామి గౌడ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**చొప్పదండి, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండల ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న బెంచీల కు ఒక బెంచ్ కి కావలసిన డబ్బులను ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ గౌడ్ , యూనియన్ సభ్యులు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి అంజయ్యకు అందజేశారు .కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు కొల్లూరి ఆనందం, సిరిపురం రాజు ,దూస రాము, రాజేష్ పవార్ ,నరేష్ ,దండే లింగన్న, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అనుమల్ల మహేష్ ,కోశాధికారి సింహాచలం విశ్వమోహన్, ప్రచార కార్యదర్శి వడ్లూరు శశి ,సభ్యులు సామల కిషోర్ ,తెలుకుంట వేణు, పెద్ది శ్రీనివాస్, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన రజక సంఘం సభ్యులు

**కోనరావుపేట: ఆగస్టు.19(ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కొనరావుపేట మండలం సుద్దాల రజక సంఘం అధ్యక్షులు అల్వాల మల్లేశం మరియు కార్యవర్గ సభ్యులు కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి రజక సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు గతంలో సంఘ భవనానికి రెండు లక్షల యాభై వేల నిధులు మంజూరు చేయగా పనులు పూర్తికానందున మిగులు పని గురించి ఐదు లక్షల నిధులు మంజూరు చేయాలని తెలపడంతో సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు.

## చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- కమిషనర్ సమ్మయ్య**

**హుజురాబాద్, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :**



మొక్కలను పెంచడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తద్వారా పచ్చదనం పెరుగుతుందని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని కెసి క్యాంపులో గల జర్నలిస్టు కాలనీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా సుమారు 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ... మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం మంచిదని అన్నారు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత బాగుంటుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ.... పర్యావరణాన్ని కాపాడడానికి మున్సిపల్ చేస్తున్న అన్ని రకాల కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. పచ్చదనం పెరగడంలో మా వంతు పాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సెక్రటరీ కామని రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ప్రెస్ క్లబ్ సభ్యులు, పలువురు విలేకరులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు




**హుజురాబాద్, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :**

186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు హుజురాబాద్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత తాలూకు జ్ఞాపకాలను పదిల పరిచేది ఫోటో అని అన్నారు. టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో ఫోటోగ్రాఫర్లు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఫోటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వాలు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, ఉపాధ్యక్షులు యాకుబ్ ఆలీ, కుమార్, సీనియర్ సభ్యులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, మురళి, మండల కమిటీ సభ్యులు రమేష్, రసూల్, అమ్జద్ ఖాన్, శ్రీధర్, శ్రీశైలం, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి**

**ఢిల్లీలో 36 గంటల రెడ్డి జాగృతి నిరసన దీక్ష**

**రెడ్డి జాగృతి వ్యవస్థాప అధ్యక్షులు బి.మాధవ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 19,ప్రజాజ్యోతి:**

అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి వెంటనే ఈడబ్ల్యూఎస్ జాతీయ స్థాయిలో కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాప అధ్యక్షులు బుట్టంగారి మాధవ రెడ్డి డిమాండ్ చేశారు,మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షను చేపట్టారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,రెడ్డి జాగృతి వ్యవస్థాప అధ్యక్షులు బుట్టంగారి మాధవ రెడ్డి,రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దామరపల్లి జగ్గారెడ్డిలు హాజరై దీక్షలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ కమిషన్,కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల అగ్రవర్ణ




కులంలో పుట్టిన పేదలందరికీ నిరుద్యోగులకు, యువకులకు,మహిళలకు, జాతీయ స్థాయిలో విద్యా,ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ తో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు, సుమారు రెండుమూడు వందల మందితో 36 గంటల పాటు చేసిన దీక్షతో నైనా ప్రభుత్వం దిగివచ్చి అగ్రవర్ణ కులంలో పుట్టిన పేదలందరికీ రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చిగిరి సతీష్ రెడ్డి,దామరపల్లి మహేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లాల కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**- తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**

**హుజురాబాద్, ఆగస్టు 19, ప్రజాజ్యోతి :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యరాజు అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈనెల 24న వరంగల్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించే సభ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరు ఇంద్రసేన ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేశ సంపద పై హక్కు కొంతమంది కార్పొరేట్లకు మాత్రమే లేదని, సంపద ఈ దేశ ప్రజల అందరిదని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకమైన ఆదివాసులను చంపుతున్నారని ఆయన అన్నారు. అటవీ హక్కుల పరిరక్షణ చట్టం గ్రామ సభ తీర్మానం ద్వారా అమలు పరచాలి కానీ ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయొద్దని ఆయన అన్నారు. ఈనెల 24న వరంగల్ లో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే సభను ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో




పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు మార్త రవీందర్, ఠాగూర్ సింగ్, వేల్పుల ప్రభాకర్, తాళ్లపల్లి కుమారస్వామి, భరత్, సదానందం, గజవెల్లి మురళి, పెట్టం కుమారస్వామి, మహేందర్ రెడ్డి, ఆరెల్లి మల్ల గౌడ్, అయిందాల అంజన్న, గొల్లూరి ప్రవీణ్ కుమార్, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**గోదావరిఖని , ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం స్థానిక అసోసియేషన్ ఫోటో భవన్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పెద్దల్లి ప్రకాష్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పెద్దెల్లి ప్రకాష్ మాట్లాడుతూ ఒక ఫోటో 100 ప్రశ్నలకు సమాధానమని ఒక ఫోటో ఎన్నో మాట్లాడలేని అనుభూతి అని తెలిపారు.ఆదివారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే ముగింపు వేడుకలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్,ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్,కోశాధికారి బండారి ప్రసాద్,సీనియర్ ఫోటోగ్రాఫర్లు గూడూరు శ్యాంసుందర్,సంఘ సురేందర్,మహిళా ఫోటోగ్రాఫర్లు రెడ్డి రోజా రాణి,ఊట్ల లావణ్య,గుడ్డేల్లి శ్రీనివాస్,ఆరెల్లి శ్రీధర్ గౌడ్,కోడి రామకృష్ణ,నస్పూరి రమేష్,తిరుపతి,చిప్ప కుమారస్వామి,వేముల రమేష్, గడ్డం కుమారస్వామి,దాసరి రమేష్,రెడ్డి శ్యాంప్రసాద్ గడమల్ల రఘు,రౌతు రమేష్,నల్లి రాంబాబు,సౌత్ కారి చంద్రకాంత్,గూడూరి పవన్ పాల్గొన్నారు.

## ఉత్తమ విలేకరిని సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**కొనరావుపేట:ఆగస్టు.19(ప్రజా జ్యోతి)**



ఉత్తమ విలేకరిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న ఆంధ్ర ప్రభ విలేకరి కటకం సంతోష్ ను కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవే పరమవదిగా ముందుకు వెళుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆంధ్రప్రభ రిపోర్టర్ గా వార్తలు రాస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తున్న అనునిత్యం ప్రజల మనసులో గెలుచుకుంటూ మంచి స్థాయిలో ముందుకు పోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో చేపూరి శ్రీనివాస్ సుద్దాల మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు మరియాలా శ్రీనివాస్ వూరడి మధు వంగాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తిచేయండి

**నాణ్యత విషయంలో రాజీపడొద్దు**

**ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిఎస్ఎంటిని పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 19, (ప్రజాజ్యోతి)**
ఐడిసిఎంటి పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయానికి పనులు పూర్తిచేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిసిఏంటిని పరిశీలించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చెత్త చెదారంతో మురికి కూపంగా మారిన ఐడిసిఏంటికి మౌలిక సదుపాయాలు కల్పించి ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నిధులు కేటాయించడం జరిగిందని టవర్ సర్కిల్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఐడిసిఎంటి భవనం ఉపయోగంలేకుండా పోయిందని అందుకే దాన్ని 79 లక్షలతో ఆధునీకరించి పార్కింగ్ తో పాటు షట్టర్స్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.నాణ్యత విషయంలోగాని నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేయడంలోగానీ ఎక్కడా రాజీపడకుండా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇంజరింగ్ అధికారులలో ఈఈ రొడ్డ యాదగిరి,డిప్యూటీ ఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,అజ్మల్ తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

**ప్రభుత్వం సరఫరా చేసే మందుల పై అవగాహన కల్పించాలి**

**ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు.చాలామంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలని అన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు.బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్ సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మెహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

## వైశ్య భవన్ లో ఫుడ్ ఫెస్టివల్



**చొప్పదండి, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని వైశ్య భవన్ లో మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్, ఎస్ హెచ్ జి ప్రొడక్ట్స్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జ్యూట్ బ్యాగులు, సర్జికల్ మాస్కులు, చేనేత చీరలు, బ్లౌజులు, లడ్డూలు తదితర వస్తువులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా విక్రయదారులు మాట్లాడుతూ పెళ్లి ,ఇతర శుభకార్యాలకు తినుబండారాలను ఆర్డర్ పై సప్లై చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్, మెప్మా టిఎంసి అనిత తదితరులు పాల్గొన్నారు.

## డీజే ఆర్గనైజర్ల బైండోవర్

**కోనరావుపేట: ఆగస్టు.19(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన12 మంది డీజే ఆర్గనైజర్ లను తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు వివాహాలు వేడుకలకు పండగలలో డీజే లు వినియోగించడం వలన అధిక శబ్దానికి కారణమయ్యే డీజే లను ఉపయోగిస్తూ వృద్ధులకు హార్ట్ పేషెంట్ చిన్నపిల్లలకు ఇబ్బందులు కలగజేస్తున్న డీజే నిర్వాహకులను భవిష్యత్తులో ఉన్న కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఆవంచనియ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కోనరావుపేట తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు



# పాఠశాలల్లో మెనూ పాటించాలి

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం చింతకుంట పరిధి శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తిరుగుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్నం భోజనం, బోధన మెటీరియల్, రీడింగ్ కార్నర్ ను పరిశీలించారు. పాఠశాలలో టీవీ పని చేస్తుందా.. ఉపాధ్యాయులు ఏం చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదనపు తరగతి గదుల కోసం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.వారి వెంట ఎంఈఓ ఆనందం, హెచ్ఎం గౌస్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఇల్లందకుంటలో ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట,ఆగస్టు19 (ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంటలో ప్రపంచ ఫ్రోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అనగోని రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటో పితామహ లూయిస్ డాగోరే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఫోటో గ్రఫీ కేక్ కట్ చేసి నివాళుల్పించారు. అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ... పుట్టుక నుండి చావు వరకు ఫోటో ప్రాముఖ్యత సమాజంలో ఎంతో ఉందన్నారు. ఫోటో వృత్తిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనగోని రమేష్, ఉపాధ్యక్షులు వట్టేపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పరకాల వంశీకృష్ణ, క్యాషియర్ బోయిన నవీన్ కుమార్, ఆర్గనైజర్ నేరెళ్ల భాస్కర్, మండల ఫోటో వీడియో గ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

## కార్మికుల వారసులకు కారుణ్య ఉద్యోగాలు ఇవ్వండి

**సింగరేణి సి అండ్ ఎం డి కి వినతి**

**గోదావరిఖని , ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**



మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల వారసులకు కారుణ్య ఉద్యోగాలు ఇవ్వాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంను కలిసి వినతిపత్రం అందజేశారు.సింగరేణి కార్మికులకు లాభాలు ప్రకటించి 40శాతం బోనస్ చెల్లించాలని,నూతన గనులు ప్రారంభించాలని,మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి ఎల్ బి కే ఎస్ గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి జే.సీతా రామయ్య,ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జి.అనురాధ ఉన్నారు.

## ఖని లో పారిశుద్ధ్యం పై అవగాహన

**గోదావరిఖని , ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**




వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ప్రశాంత్ నగర్ లోని ప్రజా మరుగు దొడ్ల ఆవరణ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఫైవ్ ఇంక్ లైన్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు.పారిశుధ్యంపై మరింత అవగాహన పెంపొందిచడానికి వాల్ పెయింటింగ్స్ చిత్రించారు. కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మాసిఓ శ్వేత,వార్డు అధికారులు, జవాన్లు,ఆర్ పి లు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్ ను ఆకస్మికంగా తనికి చేసినా డీఎంహెచ్ఓ

**తంగళ్ళపల్లి ఆగస్టు 19 :(ప్రజా జ్యోతి)**



డెంగ్యూ నివారణ కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ,కేసీఆర్ నగర్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహిoచినా జిల్లా వైద్యాధికారి రజిత. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షపాతం కురుస్తున్నందున నీటి నిల్వలు ఉండే అవకాశము ఉన్నందున గ్రామ పరిసరాల్లో మరియు ఇంటి పరిసరాలలో నీరు నిలిచే అవకాశం ఉన్నందున ప్రతిరోజు డ్రై డే కార్యక్రమం మరియు డెంగ్యూ నివారణలో సంబంధిత శాఖల సమన్వయంతో నిర్వహించవలసిందిగా కోరారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి చికిత్స అందించవలసిందిగా తెలిపారు. వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్ర పరిధిలోనే అందుబాటులో ఉండవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత, రాపిడ్ రెస్పాన్స్ టీం మరియు ఏఎన్ఎంజ్యోతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన

**కోనరావుపేట: ఆగస్టు.19(ప్రజా జ్యోతి)**




రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలలో పలు అంశాల పైన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం నమోదవుతున్న పలు కేసుల గురించి వివరించారు రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై అవగాహన చేశారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనాలకి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాలని అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఇట్టి నియమాలు అతిక్రమిస్తే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలు బ్యాంకు అధికారులమని ఫోన్ చేసి ఓటిపి తదితర వివరాలు అడుగుతారని ఎవరికీ తెలుపవద్దని సూచించారు అలాగే డయల్ 100 కు అత్యవసర సమయంలో మాత్రమే వినియోగించుకోవాలని పోలీసు వ్యవస్థ 24ఐ 7 సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటుయని తెలిపారు గ్రామంలో ఏవైనా శాంతిభద్రతల సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు

# పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ

### కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్

**ఇల్లందకుంట,ఆగస్టు19 ( ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ప్రతి పేదవారి సొంతింటి కల నెరవేరిందని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో గడ్డి కొమురయ్య అనే లబ్ధిదారునికి బేస్మెంట్ లేచిన వెంటనే వారం రోజుల్లో మొదటి విడత లక్ష రూపాయలు అతని ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేసి నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రొసీడింగ్ కాపీలు అందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదు అనే ఉద్దేశంతోనే ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు లేకుండా లొకేషన్ ట్యాగింగ్ ఫినిషింగ్ ద్వారా గుర్తించి ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు.




5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందే విధంగా విధివిధాన రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి గురి చేయకుండా వెంట వెంటనే నిధులు లబ్ధిదారులకు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ మంత్రులకు గడ్డి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి సేవ కార్యక్రమం

### హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర

### ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐ కరుణాకర్

**హుజురాబాద్ టౌన్,ఆగస్టు 19, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు 19వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు ఊరులోని వారందరికీ ఎరక పరుచుట ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నాము తెలియజేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం పట్టణ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొన్నారు. పట్టణ వాసులు భక్తులు కలిసి కోలాట నృత్యాలు చేసి చాలా గొప్ప కార్యక్రమము అని ఇందులో పాల్గొనడం మా అదృష్టమని తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ



సందర్భంగా హుజూరాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హుజురాబాద్ సీఐ కరుణాకర్ పాల్గొని స్వామివారికి ఖాయా కర్పూరం సమర్పించి పల్లకి మోశారు సీఐ మాట్లాడుతూ చాలా గొప్ప కార్యక్రమము ఇందులో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన భగవద్గీత జ్ఞానం అందరూ తెలుసుకొని ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని తద్వారా మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి ,ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి లక్షట్ పేట్ శాఖ అధ్యక్షులు రసబత్తుల రావణ్ రాజు, రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి, గోపికృష్ణ, తిరుపతి చారి, రాంబాబు, కుమారస్వామి, రామస్వామి,రాహుల్, శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ్, శివ సాయి, ఫణిందర్, బోయినపల్లి సంతోష్, నరేష్, శ్రీదేవి, జ్యోతి, పద్మ, ప్రియాంక, సరిత, దివ్య, చంద్రవ్వ, మౌనిక, అక్షర, అద్వితీయ, నక్షత్ర, ఆశ్రిత ఆరాధ్య, గోదావరిఖని దివ్య, స్రవంతి, రాకేష్, మోక్షజ్ఞ, ఋషి, సంతోష్, భక్తులు కాలనీవాసులు పట్టణ ప్రజలు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు

### -యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు.

### -జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు – 19 (ప్రజాజ్యోతి):**

యూరియా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ గీతే అన్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# రైతులపై బీజేపీ ప్రభుత్వం కుట్ర

**రైతులను బి ఆర్ ఎస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు**

**రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలో డిల్లీ చేపడుదాం:కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

**తంగళ్ళపల్లి ఆగస్టు 19:( ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత సృష్టిస్తున్న బీజేపీ ప్రభుత్వని మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడన్నీ తీవ్రంగా ఖండించారు.రైతుల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రైతులను భయభ్రాంతులను చేసే కుట్రలకు బిఆర్ఎస్ నాయకులు తెర లేపుతున్నరన్నారు. రైతుల పక్షాన ఛలో డిల్లీ చేపట్టి..కేంద్రాన్నీ నిలదీసే కార్యక్రమంలో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్లనే రాష్ట్రంలో యూరియా కొరత ఉందన్నారు, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కొరత సృష్టిస్తూ రాష్ట్ర రైతాంగంపై వివక్ష చూపుతున్నారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సింది ఉండగా..వచ్చింది కేవలం 5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందినీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటే బీజేపీ, బిఆర్ఎస్ నేతల కండ్లు మండుతున్నాయి అన్నారు. కేంద్రాన్ని నిలదీసి రైతులకు అండగా ఉండాల్సినా బిఆర్ఎస్ నేతలు బీజేపీకి మద్దతు పలికి కుట్రలు చేస్తున్నారన్నారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలో డిల్లీ పెట్టుకొని కేంద్ర పెద్దలను నాయకులను నిలదిద్దాం అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు బీజేపీ అసమర్థ నాయకత్వమే కారణమణి,రైతులు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడి బీజేపీ



నాయకులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. గత ఖరీఫ్ సీజన్ లో సిరిసిల్ల జిల్లాకు 11800 మెట్రిక్ టన్నుల యూరియా వస్తె. ఇప్పుడు 13.200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందనీ,గతంతో పోలిస్తే యూరియా ఎక్కువ వచ్చిందనే విషయాన్ని రైతులు గమనించాలనీ కోరారు. యూరియా పక్కదారి పట్టకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి యూరియా పంపిణీ చేస్తుంది, భవిష్యత్తులో యూరియా పంపిణీ టోకెన్ ద్వారా ఇచ్చే విదంగా సరఫరా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి రైతులు ఆగం కావద్దు అని కోరారు. ఈ పాత్రికేయ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నేరల్ల నర్సింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి,మార్కెట్ డైరెక్టర్ లు తిరుపతి రెడ్డి,ఆరేపల్లి బాలు,పొన్నాల పరుశురాం,నాయకులు బాలసాని శ్రీనివాస్, మల్లేశం యాదవ్,లక్ష్మీరాజం ,వేల్పుల సాయిప్రసాద్,ఎడ్ల తిరుపతి, భరత్ గౌడ్,కిషన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**"బుధవారం బోధన"కు ప్రాధాన్యం ఇవ్వాలి**

**ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 19, (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంగ్లీషులో పట్టు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇంగ్లీషులో రాణించేందుకు తీసుకుంటున్న చర్యలను వేదికపై వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్లంలో రాణించేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు. స్పెల్ బి, హ్యాండ్ రైటింగ్, బుక్ రివ్యూ, సందేశాత్మక సినిమా రివ్యూ రాయించడం వంటివి అమలు చేయాలని తెలిపారు. బుధవారం బోధనలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో లిటరల్లీ ల్యాంటన్ లాంగ్వేజ్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ, తెలుగు తదితర



లాంగ్వేజీలలో పట్టు సాధిస్తారని తెలిపారు. ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపకరిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరు ఇంగ్లీషులో రాణించేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశంలోనూ విద్యార్థులు నేర్చుకున్న ఇంగ్లీష్ అంశాలను విద్యార్థుల ద్వారానే తెలియజేయాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజు ఒక పేజీ రాయించడం, రెండు పేజీలు చదివించడం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల వేధింపులతో వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 19 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లో వడ్డీ వ్యాపారుల ఆగడాలు శ్రుతిమించుతున్నాయి. ప్రజల అవసరాలు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీలపై వడ్డీలు వసూలు చేస్తూ ప్రజల రక్తం జలగల్లా పీలుస్తున్నారు.తాజాగా సోమవారం రాత్రి కరీంనగర్ రూరల్ మండలంని బొమ్మకల్ గ్రామానికి చెందిన తంగెళ్ల శ్రీనివాస్(44), అనే వ్యక్తి వడ్డీ వ్యాపారుల వేధింపులతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బొమ్మకల్ కృష్ణానగర్ కి చెందిన మృతుడు తంగెళ్ల శ్రీనివాస్(44) హమాలి పని చేస్తూ జీవిస్తున్నాడు,తన అవసరాల నిమిత్తం



గ్రామానికి చెందిన చింతపండు నాగరాజు అనే వ్యక్తి వద్ద నాలుగు లక్షలు అప్పుగా తీసుకున్నాడు,పలు దఫాలుగా రూ.15 లక్షలు చెల్లించినప్పటికీ మరో రూ.27 లక్షలు ఇవ్వాలని చింతపండు నాగరాజు మరో వ్యక్తి బట్టు రాజేందర్ తో కలిసి బెదిరింపులకు పాల్పడ్డారు, అంతటితో ఆగాక లాయర్ నుంచి నోటీసులు సైతం పంపించడంతో శ్రీనివాస్ మనస్థాపానికి గురై ఇంటి వెనకాల ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,మృతుడి కుమారుడు తంగెళ్ల హర్షిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు,

## రేషన్ కార్డులు పంపిణీ

**తంగళ్ళపల్లి ఆగస్టు 19: (ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం ఓబులపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త రవీందర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా అందరికీ నాణ్యమైన సన్నబియ్యం కూడా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రఘువీరా రెడ్డి, అలువాల లక్ష్మణ్, రేషన్ డీలర్ అలువాల సరళ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళ

**కొనరావుపేట: ఆగస్టు.19(ప్రజా జ్యోతి)**



మండలంలోని ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళ నిర్వహించారు మేళ సెక్టోరియల్ అధికారి శైలజ మండల విద్యాధికారి మురళి నాయక్ తో కలిసి ప్రారంభించారు ఈ మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం ప్రదర్శించారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతో సృజనాత్మకతతో తయారుచేసిన వాటిని పిల్లలు సులభంగా నేర్చుకునే విధంగా ఆకట్టుకుంటాయని ఈ మేలను వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట ప్రధానోపాధ్యాయులు రాజేశం వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే యూరియా కొరత వచ్చింది

**రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్:మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజభీంకార రాజన్న**

**తంగళ్ళపల్లి ఆగస్టు 19: ( ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సహకార సంఘం దగ్గరికి వెళ్ళి రైతులతో మాట్లాడిన గులాబీ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాజన్న మాట్లాడుతూ పది సంవత్సరాల్లో యూరియా సరఫరాకు రాని కరువు ఇప్పుడెందుకొచ్చిందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు, రానున్న రోజుల్లో రైతులు తిరగబడే రోజులు రావడం ఖాయం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గోస పెట్టుకుంటుందనీ, రైతులకు యూరియాను సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే యూరియా కొరత వచ్చిందన్నారు. గత పది సంవత్సరాల్లో కనపడని కరువు ఇప్పుడు ఎందుకొచ్చిందనీ, ఒక్క బస్తా ఇస్తే పది ఎకరాల భూమి ఉన్న రైతుల పరిస్థితి ఏంటనీ ప్రశ్నిస్తున్నామన్నారు, ప్రతి ఒక్క రైతుకు రుణమాపి చేశామని గొప్పలు చెప్పుకొని ఇప్పటికి చేయలేదన్నారు. ప్రతి విషయంలో రైతులను చిన్నచూపు చూస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం,యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఏ ప్రభుత్వంలో గిటువంటి పరిస్థితి చూడలే: రైతులు కాంగ్రెస్ వచ్చినప్పటి నుండే నీళ్ల,యూరియా కొరత వచ్చిందనీ,పాస్ బుక్కుకు ఒక్క బస్తా ఇస్తే 5ఎకరాల భూమున్న రైతుల పరిస్థితి ఏందనీ అడిగారు. ఇప్పటికైనా యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతున్నామన్నారు.